# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి Rangareddy | మంగళవారం 28-10-2026 TUESDAY 28-10-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 138 Issue : 138 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/- |
|---|---|---|---|---|---|


మనకు లభించే చిన్న అవకాశాలే భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని చేరుస్తాయి
– బెంజమిన్ ఫ్రాంక్లిన్

## కేటీఆర్, హరీశ్ రావు

# భ్రమల్లో ఉన్నారు

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్ ధీమా
- తెలంగాణలో బీజేపీ పని అయిపోయిందని



**హైదరాబాద్ ( నమస్తే హైదరాబాద్):** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడు తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తం గా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చి నట్లు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు.

## ఎల్‌నినో ప్రభావంతో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం



**సంగారెడ్డి జిల్లా, అక్టోబరు 27 :** ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ( వ్యాఖ్యానించారు. రైతులు చాలా అనుభవజ్ఞులని.. ఈ కరువుపై దృష్టి పెట్టి రెండో పంటను వేయొద్దని కోరారు. ప్రతిపక్షాలు కూడా ఉన్న వాస్తవాన్ని అన్నదాతలకు చెబితే బాగుంటుందని పేర్కొన్నారు. (మంగళవారం) సంగారెడ్డిలో మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని జడ్పీ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ఈటల రాజేందర్

# పాదయాత్రకు బ్రేక్

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు డిమాండ్‌తో యాత్రకు పిలుపు
- ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్‌లో ప్రారంభానికి ముందే ఉద్రిక్తత
- ఎంపీగా తన నియోజకవర్గంలో పర్యటించే హక్కు ఉందన్న ఈటల
- గతంలో ఇదే అంశాన్ని సీఎం రేవంత్ ప్రస్తావించారని గుర్తు చేసిన బీజేపీ ఎంపీ



**హైదరాబాద్(నమస్తే హైదరాబాద్):** మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈరోజు ఉదయం ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా, చివరి నిమిషంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ నుంచి నాలుగు రోజుల పాటు ఈ పాదయాత్ర జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈటల రాజేందర్ ఉదయాన్నే ఏదులాబాద్ చేరుకుని, స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు.

## తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు

# కుట్టు మిషన్లు



**హైదరాబాద్, ( నమస్తే హైదరాబాద్):** బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ (మంగళ వారం) సచివాలయంలో సమీక్ష సమా వేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. 38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. తెలంగాణలోని 327 గురుకులాల్లో 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు, ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలన్నారు. బీసీలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక కమిటీని నియమించాలన్నారు.

# 'సత్యం శివం సుందరం'

## సేవ్ ఓట్ ర్యాలీ వేళ రాహుల్ గాంధీ ఆసక్తికర పోస్ట్



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన సోషల్ మీడియా ఖాతాలో చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘంతో వివాదం కొనసాగుతున్న వేళ శివుడికి ప్రతీకగా ఉన్న మూడు అడ్డగీతల విభూది, నిలువుగా ఉన్న ఎర్రటి కుంకుమ రేఖతో కూడిన చిత్రాన్ని ఆయన పంచుకున్నారు.

# తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్

## గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్ భారీ ప్లాన్!

**హైదరాబాద్,( నమస్తే హైదరాబాద్):** రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగం గానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తో ంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామి కవేత్తలకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిం చనున్నారు.తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా



గ్లోబల్ సమ్మిట్‌ను రేవంత్ సర్కార్ నిర్వహించనుంది. ప్రధాన సమ్మిట్‌కు 1,500కు పైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులకు ఆహ్వానాలను అందిం చనున్నారు. ఇప్పటికే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ రోడ్‌షోలు నిర్వహించిన విషయం తెలిసిందే. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకు పైగా కంపెనీలు, సంస్థలకు ఆహ్వానాలను అందించ నున్నారు. ఫ్యూచర్ సిటీలో 25 సెక్టార్లుగా ప్రధాన సమ్మిట్ వేదికను విభజించారు.ప్లీనరీలు, సెమినార్లు, చర్చలు, ఒప్పందాల కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రతినిధుల కోసం రవాణా, వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రతినిధికి సమన్వయ బాధ్యతల కోసం సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు.

## ఆర్టీసీ వరంగల్ రీజియన్‌కు దసరా ఆదాయం

# రూ. 33.63 కోట్లు




**వరంగల్( నమస్తే హైదరాబాద్):** దసరా పండుగ పర్వదినం సందర్భం గా ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర వేసిన ఆర్టీసీ వరంగల్ రీజియన్‌కు రూ.33.63 కోట్ల ఆదాయం వచ్చినట్లు వరంగల్ ఆర్ఎం భవాని ప్రసాద్ తెలిపారు. టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజియన్ నిర్వహించిన ప్రత్యేక బస్సు సర్వీస్‌లు విజయవంతం అయినట్లు పేర్కొన్నా రు. అక్టోబరు 9 నుంచి 25వ తేదీ వరకు 17 రో జుల పాటు రీజియన్‌లోని 9 డిపోల పరిధిలో 63.76 లక్షల కిలో మీటర్లు బస్సు సర్వీస్‌లు నడుపగా 61.07 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చి రూ. 33.63 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు సోమవారం వరంగల్ రీజినల్ మేనేజర్ భావాని ప్రసాద్ తెలి పారు. మొత్తం ప్రయాణికుల్లో 39.98 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించు కున్నట్లు పేర్కొన్నారు.నుమకొండ డిపో రూ. 4.25 కోట్లు, జనగామ డిపో రూ. 3.81 కోట్లు, వరంగల్ -1 డిపో రూ.5కోట్లు, వరంగల్ -2 డిపో రూ.5.74 కోట్లు, మహబూబాబాద్‌డిపో రూ.2.20 కోట్లు, నర్సం పేట డిపో రూ.2.74 కోట్లు, పరకాల డిపో రూ. 2.50 కోట్లు, తొర్రూరు డిపో రూ. 3.65 కోట్లు, భూపాలపల్లి డిపో రూ.3.69 కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రం పిచ్చోడి చేతిలో

# రాయిలా మారింది

- ప్రభుత్వమే కృత్రిమ కరవు సృష్టిస్తోందని కేటీఆర్ ఆరోపణ
- గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని విమర్శ
- మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్య



**హైదరాబాద్ ( నమస్తే హైదరాబాద్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గోదావరిలో నీళు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఎత్తిపోయకుండా ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రంలో కరవు పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులను వరి వేయవద్దని చెప్పడాన్ని తప్పుబట్టారు."రాష్ట్రం ప్రస్తుతం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది" అని కేటీఆర్ మండిపడ్డారు. రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, రాష్ట్రంలో కరవు ఉంటే ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులకు టెండర్లు పిలుస్తోందని ఎద్దేవా చేశారు. మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలు ఓపిక పట్టాలని కోరారు.అయితే కేటీఆర్ ఆరోపణలను కాంగ్రెస్ నేతలు ఖండించారు. కేటీఆర్ విదొంగ కన్నీళ్లని, గోదావరి జలాలను వృథా చేయడం లేదని, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద నీటిమట్టం తక్కువగా ఉన్నందున పంపులను నడపడం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు.

# ఇక ట్రిపుల్ ఇంజన్ సర్కార్.

## స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం:




**అమరావతి ( నమస్తే హైదరాబాద్):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పూర్తిస్థాయిలో కసరత్తు చేసిందని, ఈ ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. నేడు జరిగిన ఎన్డీఏ మీడియా సమావేశంలో ఆయనమాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై తాను, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇంతగా శ్రమించలేదని, ఎంపీటీసీ స్థాయి వరకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించామని వివరించారుఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "మా ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్లు సొంత కుటుంబంలోనే సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. వారి ఆలోచన ప్యాలెస్ కోసం అయితే, మా ఆలోచన, తపన పేద ప్రజల కోసం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# గ్రావిటీతో నీళ్లిస్తే

# రాజీనామా చేస్తా:

- తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీతో నీళ్లు తెస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్



**హైదరాబాద్( నమస్తే హైదరాబాద్):** తెలంగాణలో తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీటిని తరలించడం సాధ్యమని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. గ్రావిటీతో నీళ్లు వస్తాయని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో నెలకొన్న కరవుకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని హరీశ్ ఆరోపించారు. "ఇది కాలం తెచ్చిన కరవు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన వ్యాఖ్యానించారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో వెంటనే సీసీ రోడ్ల పనులు ప్రారంభించాలి

- అధికారులకు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆదేశాలు
- కాలనీవాసుల సమక్షంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులు వెంటనే చేపట్టాలని స్పష్టం



**రామంతాపూర్, అక్టోబర్ 27( నమస్తే హైదరాబాద్):**
రామంతాపూర్ డివిజన్ వెంకట సాయి నగర్ కాలనీలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌లతో కాలనీవాసుల సమక్షంలో ఫోన్ ద్వారా మాట్లాడి, పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కాలనీలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షిస్తూ నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలనీలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి కావాలని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.కాలనీవాసుల సమస్యలపై స్పందించి, సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని సూచించడంపై వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, కాలనీ సభ్యులు, కాలనీ ప్రజలు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి , బిజెపి మేడ్చల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ , బిజెపి సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి ,నరసింహారెడ్డి, కాలనీ గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, గోపాల్ యాదవ్ , సర్వ సత్తయ్య యాదవ్, శివ శంకర్ , సంజీవ , బీరప్ప, కమిటీ సభ్యులు ఆర్ గోవింద్, జి అశోక్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, శివకుమార్ , రామకృష్ణ,చలపతిరావు,శెట్టిరమేష్ ,శేఖర్, హరీష్, సిద్ధు గౌడ్, చిటికెల శ్రీనివా స్ , పెద్ద నరసింహ, మహేష్ గౌడ్ ,నరసింహ,గణేష్ ,భానుచందర్ , గొట్టికె శ్రీశైలం, వెంకటేష్ , చారి,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ నగర్‌లో వీధి దీపాల సమస్యకు పరిష్కారం

--- యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ చొరవతో 10 వీధి దీపాల ఏర్పాటు



**వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**
బాలకృష్ణ నగర్‌లో వీధి దీపాల సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీలో వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో 10 వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.
ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అరుణ్ పటేల్ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీలో రాత్రి వేళల్లో వెలుతురు సమస్య తీరడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఆకారపు అరుణ్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలతో కలిసి పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# బెస్ట్ సోషల్ వర్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు స్వాతి కురేటి ఎంపిక

- నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సేవలందిస్తున్న స్వాతి కురేటి




**నాచారం, అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**
బెస్ట్ సోషల్ వర్కర్ ఇంటర్నేషనల్ అవార్డు--2026కు కాప్రాకు చెందిన స్వచ్ఛంద సేవకురాలు, స్పెషల్ ఫ్రెండ్స్ సంస్థ నిర్వాహకురాలు స్వాతి కురేటి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని జాతీయ అవార్డు ఎంపిక కమిటీ ప్రకటించింది. ఈ అవార్డుకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ స్వాతి కురేటికి అందజేశారు.కాప్రాలో ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం ఒక సంస్థను నిర్వహిస్తున్న స్వాతి కురేటి, స్పెషల్ ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. దివ్యాంగులైన పిల్లల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలను గుర్తించి ఈ అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.నవంబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభల సందర్భంగా స్వాతి కురేటికి ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచంలోని 10 దేశాలతో పాటు భారతదేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు 1,000 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అవార్డు గ్రహీతగా పాల్గొనడంతో పాటు, అతిథిగా హాజరై సామాజిక సేవపై స్వాతి కురేటి ప్రసంగించనున్నారు.ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ప్రోత్సహించడంతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులు, సామాజిక సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులు అందజేస్తోందని తెలిపారు. సమాజానికి సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.స్వాతి కురేటికి అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు టేకి రాజశేఖర్, కనుకుంట్ల విజయ్ కుమార్, అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యుడు కొమ్ముగు వెంకటేశ్వర్లు, మండల ఈశ్వరరావు ఉన్నారు.

# హెచ్ఎంటీ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం




**నాచారం, అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు వీలుగా హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. హెచ్ఎంటీ కమాన్ పక్కన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపును నిర్వహించారు.
ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పట్టభద్రులకు అవసరమైన సహకారం అందించారు. పట్టభద్రులు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మేకల ముత్యం రెడ్డి, యాదగిరి రెడ్డి, బాల్ రెడ్డి, వేముల మారయ్య, మక్బూల్ భాయ్, కట్ట బుచ్చన్న గౌడ్, వీరాంజనేయులు, చంద్రశేఖర్, కోటి, సంతోష్, శ్రీనివాస్ యాదవ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌తో కలిసి మహా పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

--- ప్రజారోగ్యాన్ని కాపాడే వరకు పోరాటం ఆగదు





**నాచారం, అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్)**
జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన 'ఛలో జవహర్‌నగర్' మహా పాదయాత్రలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. మంగళవారం ఎదులాబాద్‌లో ప్రారంభమైన ఈ పాదయాత్రలో గౌరవ పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌తో కలిసి ఆయన అడుగులో అడుగు వేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన మద్దతు ప్రకటించారు.డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న భరించలేని దుర్గంధం, భూగర్భ జలాల కలుషితం, వాయు కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల్లోని వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేవరకు స్థానిక ప్రజలకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.ఈ పాదయాత్రలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చంద్రమౌళి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, హన్మంత్ బిరాదర్, రాజిరెడ్డి, క్రాంతి కుమార్, మంజులవాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న జ్యోతిని పరామర్శించిన బండి రమేష్.



**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 27(కూకట్ పల్లి):** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పి. జ్యోతి ని పరామర్శించిన బండి రమేష్ సోమవారం బేగంపేటలోని వెల్నెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బండి రమేష్ కార్యాలయ పీఏ పౌర్ణిమ తల్లి పి. జ్యోతి ని టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వెల్నెస్ హాస్పిటల్ ఎండీ శ్రీకాంత్ గౌడ్ ని కలిసి, జ్యోతికి అందిస్తున్న వైద్య చికిత్స మరియు ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అరుణ్ గౌడ్, ఎజాజ్, శృంజిత్, కరుణాకర్, రమాదేవి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మీ గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237



# రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో మెడల్ సాధించిన నాడికుడి శివానిని అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.

**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 27(కూకట్ పల్లి):** కూకట్‌పల్లికి చెందిన నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని నాడికుడి శివాని రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో రెజ్లింగ్ విభాగంలో 57 కేజీల కేటగిరీలో బంగారు పతకం సాధించిన సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివానిని రాజేశ్వరరావు అభినందించి, ఆశీర్వదించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి, తన తల్లిదండ్రులతో పాటు కూకట్‌పల్లి ప్రాంతానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కొడిచర్ల వినోద్ కుమార్, ఖైతలాపూర్ డివిజన్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



# నీటి సంరక్షణకు నడుం బిగిద్దాం.. నీటి సంక్షోభాన్ని నివారిద్దాం!

### --- నీటి సంరక్షణే భవిష్యత్తుకు పునాది: కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**హబ్సిగూడ , అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** భవిష్యత్తులో నీటి సంక్షోభాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు నడుం బిగించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.




**నీటి పొదుపునకు పాటించాల్సిన సూచనలు:**

సగం గ్లాసు నీరు: అతిథులకు అవసరమైనంత మాత్రమే నీటిని అందించి, మిగిలిపోయే నీటి వృథాను అరికట్టాలి. బకెట్‌తో స్నానం: షవర్‌కు బదులుగా బకెట్‌తో స్నానం చేయడం ద్వారా నీటిని పొదుపు చేయవచ్చు. నీటి పునర్వినియోగం: వృథాగా పోయే నీటిని ఇతర అవసరాలకు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలి.

కుళాయి కట్టేయండి: పళ్లు తోముకునే సమయంలో, షేవింగ్ చేసేటప్పుడు కుళాయిని తెరిచి ఉంచకుండా నీటి వృథాను అరికట్టాలి.ప్రతి నీటి చుక్కా విలువైనదే!నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, నీటి వనరులను కాపాడుకోవాలని కంది శ్రవణ్ కుమార్ రెడ్డి సూచించారు. నేటి నీటి పొదుపు భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 27(కూకట్ పల్లి):** నిజాంపేట్‌లోని కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, గతంలో ఓటు వేసిన పట్టభద్రులు సైతం తిరిగి తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు తన ఇంటి నుంచే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, తమ కుటుంబ సభ్యులతో పాటు కాలనీలు, డివిజన్లలోని పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో సమయం వృథా చేయకుండా ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను, యువతకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించేలా, మంచి మెజారిటీ సాధించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బాలల భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన న్యాయాధికారులు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 27 (నమస్తే హైదరాబాద్):** బాలల హక్కులను పరిరక్షించడంతో పాటు, వారిపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని న్యాయాధికారులు సూచించారు. పిల్లలు తమకు ఎదురయ్యే అసురక్షిత పరిస్థితులను గుర్తించి, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సుదర్శన్ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లాలోని పలు పాఠశాలల్లో బాలల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా వెల్కటూరు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రశాంత్ నగర్‌లోని స్ప్రింగ్ డాలెస్ ఉన్నత పాఠశాలతో పాటు సిద్దిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెల్కటూరు, మిట్టపల్లి, ప్రశాంత్ నగర్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం-2012లోని ముఖ్యమైన అంశాలను వివరించారు. పిల్లలపై లైంగిక వేధింపులు జరగకుండా అరికట్టడంలో తల్లిద




ండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కుమార స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా మౌనంగా ఉండకుండా నమ్మకమైన పెద్దలకు తెలియ జేయాలని తెలిపారు. పిల్లలకు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం, వారిలో ధైర్యాన్ని నింపడం, చట్టపరమైన రక్షణలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సైబర్ క్రైమ్స్ డీఎస్పీ రాజు, ఎస్ఐ దివ్య, చైల్డ్ ప్రొటెక్షన్ వింగ్‌కు చెందిన గణేష్, వెల్కటూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, మిట్టపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్, స్ప్రింగ్ డాలెస్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల వంశీధర్ రావు 53వ జన్మదిన వేడుకలు

### రక్తదానం, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ సేవా కార్యక్రమాలతో వేడుకలు





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 27 (నమస్తే హైదరాబాద్):** కేవీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు 53వ జన్మదిన వేడుకలు సిద్దిపేట పట్టణంలో, నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కేవీఆర్ ఫౌండేషన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం పట్టణంలోని పలు దేవాలయాల్లో వంశీధర్ రావు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నకోడూరు, నారాయణరావుపేట, నంగునూరు మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కేవీఆర్ సేన సభ్యులు పట్టణంలోని పలు కూడళ్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**రక్తదానం చేసిన వంశీధర్ రావు**

పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వంశీధర్ రావు అభిమానులు ఉత్సాహంగా రక్తదానం చేయగా వంశీధర్ రావు సైతం స్వయంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఆయనకు గజమాల వేసి, ఖడ్గాన్ని బహూకరించి, శాలువాలతో సత్కరించారు.

**సేవా కార్యక్రమాలే లక్ష్యం**

ఈ సందర్భంగా కల్వకుంట్ల వంశీధర్ రావు మాట్లాడుతూ కేవీఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్స్ అందించడంతో పాటు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని వెల్లడించారు. తన జన్మదినం సందర్భంగా ఇంతమంది అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల కన్నారావుతో పాటు కేవీఆర్ ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

- కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పదో తరగతి విద్యార్థినికి తక్షణ ఆర్థిక సాయం
- ఆరు నెలల పాటు వైద్య ఖర్చులు భరిస్తానని భరోసా
- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి






**జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించడం తన బాధ్యతగా భావిస్తూ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి మరోసారి తన సేవా హృదయాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ నిరుపేద కార్యకర్త కుమార్తె వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకున్న ఆయన, స్వయంగా ఆ కుటుంబం ఇంటికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, చికిత్స ఖర్చులను భరిస్తానని భరోసా ఇచ్చి ఆ కుటుంబంలో ఆశలు నింపారు.దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాపాక సురేందర్ - శ్రీలత దంపతులకు ముగ్గురు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తె శ్రీనిక పదో తరగతి చదువుతోంది. అయితే, శ్రీనిక రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర అనారోగ్య సమస్యను ఎదుర్కొంటుండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి మరింత ఆర్థిక భారం ఎదురైంది.ఈ విషయం తెలుసుకున్న పల్లా సుందర్ రాంరెడ్డి మంగళవారం బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి శ్రీనిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే ఇంతటి అనారోగ్య సమస్యను ఎదుర్కొంటున్న విద్యార్థినిని చూసి చలించిపోయారు. వైద్య చికిత్సకు సంబంధించి తండ్రి సురేందర్ వివరాలను అడిగి తెలుసుకోగా, శ్రీనికకు వారానికి రెండుసార్లు చొప్పున సుమారు ఆరు నెలల పాటు డయాలసిస్ చేయించాల్సి ఉంటుందని, ఒక్కో వారం దాదాపు రూ.12 వేల వరకు ఖర్చవుతుందని తండ్రి వివరించారు.దీంతో వెంటనే స్పందించిన పల్లా సుందర్ రామిరెడ్డి తక్షణ సాయంగా రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అంతటితో ఆగకుండా, శ్రీనిక చికిత్స కోసం వారానికి సుమారు రూ.12 వేల చొప్పున ఆరు నెలల పాటు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆయన భరోసాతో బాధిత కుటుంబానికి కొంత ఊరట లభించింది.సేవే లక్ష్యం.. ఆపదలో ఉన్నవారికి అండగా.రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు చేయూతనివ్వడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా పల్లా సుందర్ రామిరెడ్డి పలువురి జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్నారు.లి ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకూడదనే మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు.సహాయం అవసరమైన సమయంలో పలికే ఓదార్పు మాటతో పాటు అందించే ఆర్థిక చేయూత బాధిత కుటుంబాలకు కొండంత ధైర్యాన్నిస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీనిక వైద్య చికిత్సకు ఆరు నెలల పాటు ఖర్చులు భరిస్తానని పల్లా సుందర్ రాంరెడ్డి ఇచ్చిన హామీ ఆయన సేవా నిరతికి, మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఆయన అందిస్తున్న సేవలు మరెన్నో కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237
బుధవారం 28-10-2026



# ప్రజలకు చేరువగా పోలీస్ శాఖ.. గ్రామ భద్రతకు పెద్దపీట..

- ఇందుప్రియాల్‌లో 16 సీసీ కెమెరాలు, గ్రామ గ్రంథాలయం ప్రారంభం
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
- సీపీ సాధన రష్మీ పెరుమాళ్





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 27 (నమస్తే హైదరాబాద్):**
ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తూ, గ్రామాల్లో శాంతిభద్రతలను బలోపేతం చేయడమే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ శాఖ చేపట్టిన 'మన పోలీస్-మన ఊరు' కార్యక్రమం ప్రజల్లో అవగాహన పెంచుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ సందర్శించారు. గ్రామానికి చేరుకున్న సీపీకి గ్రామస్తులు కోలాటాలతో, బంజారా గిరిజనులు సంప్రదాయ ఆటపాటలు, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను, గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించారు.

**గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచం**
గ్రామాల్లో నేరాలను అరికట్టడంతోపాటు, నేరాలకు సంబంధించిన ఆధారాలను త్వరగా సేకరించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సీపీ సాధన రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. ఇందుప్రియాల్ గ్రామంలో 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఇతర గ్రామాల ప్రజలు కూడా ఇందుప్రియాల్‌ను ఆదర్శంగా తీసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కెమెరాలను నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు నిర్వహణ చేపట్టాలని కోరారు.

**యువత పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలి**
యువతకు ఉపయోగపడేలా గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని సీపీ తెలిపారు. యువత స్మార్ట్‌ఫోన్లకు, అంతర్జాలానికి అతిగా అలవాటు పడకుండా పుస్తక పఠనంపై దృష్టి సారించాలని సూచించారు. పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయం, ప్రభుత్వ పాఠశాల గోడలపై పోలీసుల ఆధ్వర్యంలో చిత్రించిన రహదారి భద్రత, మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన చిత్రాలను సీపీ పరిశీలించారు. విద్యార్థులు నిర్వహించిన రహదారి భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, అంతర్జాల నేరాలపై అవగాహన కల్పించే రంగవల్లుల పోటీలను తిలకించి అభినందించారు. పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

**మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఇవ్వండి**
మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని సీపీ హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నా, విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వాటికి బానిసైన వారికి తగిన చికిత్స అందించి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సామాజిక అవగాహన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. రహదారి భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై లఘుచిత్రాలను ప్రదర్శించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు గ్రామ యువతకు, పోలీసు బృందానికి మధ్య నిర్వహించిన వాలీబాల్ పోటీని సీపీ ప్రారంభించారు.

**రహదారి మరమ్మతులు చేపట్టిన పోలీసులకు అభినందనలు**
ఇందుప్రియాల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన దౌల్తాబాద్ పోలీసులు సుమారు 1.5 కిలోమీటర్ల మేర గుంతలను పూడ్చివేశారు. ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టిన పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు.

**రహదారి నిబంధనలు పాటించాలి**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, ఎదురుదిశలో వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సీపీ సూచించారు. రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. నకిలీ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఒకసారి వినియోగించే రహస్య సంకేత సంఖ్య (ఓటీపీ) ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించ కూడదని సూచించారు. అంతర్జాల మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల మోసపోయిన డబ్బును నిలిపివేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఆడపిల్లలకు ఉన్నత విద్య అందించి, వారు స్వతంత్రంగా జీవించే స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

**ప్రజల కోసమే పోలీసుల సేవలు**
ఈ సందర్భంగా సీపీ సాధన రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ గత ఏప్రిల్‌లో ప్రారంభించిన 'మన పోలీస్-మన ఊరు' కార్యక్రమాన్ని ఇప్పటికే అన్ని పోలీస్ సర్కిళ్ల పరిధిలో నిర్వహించామని తెలిపారు. పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారనే నమ్మకాన్ని ప్రజల్లో పెంపొందించడం, పోలీసులకు ప్రజలకు మధ్య దూరాన్ని తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. సమాజంలో జరిగే నేరాలు, చట్టాలు, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు కుశాల్కర్, ఏఆర్ సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసీపీ నరసింహులు, తొగుట సీఐ శ్రీను, ఇన్‌స్పెక్టర్ లతీఫ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విష్ణు ప్రసాద్, దౌల్తాబాద్ ఎస్సై అరుణ్, ఎస్సైలు నవీన్, బాలకృష్ణ, రేణుక, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# నీటి సంరక్షణకు నడుం బిగిద్దాం.. నీటి సంక్షోభాన్ని నివారిద్దాం!

### --- నీటి సంరక్షణే భవిష్యత్తుకు పునాది: కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**హబ్సిగూడ , అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**
భవిష్యత్తులో నీటి సంక్షోభాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు నడుం బిగించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.నీటి పొదుపునకు పాటించాల్సిన సూచనలు: సగం గ్లాసు నీరు: అతిథులకు అవసరమైనంత మాత్రమే నీటిని అందించి, మిగిలిపోయే నీటి వృథాను అరికట్టాలి. బకెట్‌తో స్నానం: షవర్‌కు బదులుగా బకెట్‌తో స్నానం చేయడం ద్వారా నీటిని పొదుపు చేయవచ్చు. నీటి పునర్వినియోగం: వృథాగా పోయే నీటిని ఇతర అవసరాలకు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. కుళాయి కట్టేయండి: పళ్లు తోముకునే సమయంలో, షేవింగ్ చేసేటప్పుడు కుళాయిని తెరిచి ఉంచకుండా నీటి వృథాను అరికట్టాలి.ప్రతి నీటి చుక్కా విలువైనదే!నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, నీటి వనరులను కాపాడుకోవాలని కంది శ్రవణ్ కుమార్ రెడ్డి సూచించారు. నేటి నీటి పొదుపు భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# బాలానగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 27(కూకట్ పల్లి):**
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం బాలానగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎన్టీఆర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, హిందూ మరియు ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనులను పరిశీలించి, వాటి అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లుగా నిరుపయోగంగా గ్రంథాలయ భవనం

- చీలాపూర్ గ్రంథాలయాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం
- పుస్తకాలు, ర్యాకులు, ఫర్నిచర్ కల్పనకు కృషి చేస్తాం
- గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 27 (నమస్తే హైదరాబాద్):**
గ్రామీణ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించాల్సిన గ్రంథాలయ భవనం నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉండటం విచారకరం. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం చీలాపూర్ గ్రామంలో ప్రారంభోత్సవం జరిగినప్పటికీ, కనీస సౌకర్యాలు లేక పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాని గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం మంగళవారం పరిశీలించారు. గ్రంథాలయ భవనం అందుబాటులో ఉన్నప్పటికీ పుస్తకాలు, పుస్తకాల ర్యాకులు, కుర్చీలు, బల్లలు వంటి కనీస సదుపాయాలు లేకపోవడంతో గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు, పుస్తక పఠనంపై ఆసక్తి ఉన్నవారికి ఉపయోగపడాల్సిన గ్రంథాలయం ఇన్నాళ్లుగా వినియోగంలోకి రాకపోవడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దరిపల్లి చంద్రం జిల్లాలోని 17 గ్రంథాలయాలను సందర్శించి, వాటి పరిస్థితులను సమీక్షించినట్లు తెలిపారు. గ్రంథాలయాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, అవసరమైన పుస్తకాలు, ర్యాకులు, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చీలాపూర్ గ్రామ గ్రంథాలయాన్ని కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని దరిపల్లి చంద్రం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా విద్యార్థులు, యువతలో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు తోడ్పాటు అందించవచ్చని అన్నారు.

**గ్రంథాలయాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలి**
ప్రారంభోత్సవం జరిగిన గ్రంథాలయ భవనం నాలుగేళ్లుగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రంథాలయానికి అవసరమైన వసతులు కల్పించాలని కోరుతున్నారు. భవనం సిద్ధంగా ఉన్నప్పుడు పుస్తకాలు, ర్యాకులు, ఫర్నిచర్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే గ్రామంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే కేంద్రాలు మాత్రమే కాదు గ్రామీణ యువత భవిష్యత్తుకు బాటలు వేసే విజ్ఞాన కేంద్రాలు. చీలాపూర్ గ్రంథాలయాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామ ప్రజల ఆశలను నెరవేర్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శానగొండ సరూప రాణి భాస్కరాచారి, ఉపసర్పంచ్ రాధారం హరీష్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్‌కు హెల్ప్ డెస్క్ ఏర్పాటు- మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో

### --- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో నాచారంలో ప్రత్యేక కేంద్రం




**నాచారం, అక్టోబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు నాచారం డివిజన్‌లోని కార్తీకయ నగర్, వీఎస్టీ పార్క్ సమీపంలో, నాచారం వార్డు కార్యాలయానికి ఎదురుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.
పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించడమే ఈ హెల్ప్ డెస్క్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టేకులపల్లి రాంచందర్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మాంగోళ్ల శివకుమార్, జోరరిపోతుల భాస్కర్, మధుసూదన్ రెడ్డి, సుగుణాకర్, కే. రామకృష్ణ రెడ్డి, పీడీ మూర్తి, హరిప్రసాద్, జబ్బార్, యూసఫ్, గోల్లూరి ప్రభాకర్, గణేష్, సుంచు వాసు, చిన్న నాయక్, గద్దల సురేందర్, గజ్వేలి శ్రీనివాస్, స్వర్ణ, రితిక, చందన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో విషాదం.. మంజీరా నదిలో దూకి ముగ్గురి గల్లంతు

**మెదక్ జిల్లా, అక్టోబరు 27** : మెదక్ జిల్లా ఏడుపాయల బ్రిడ్జి వద్ద మంజీరా నదిలో దూకి తల్లి, ఇద్దరు కుమార్తెలు గల్లంతయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన సరిత (25), తన కుమార్తెలు వైష్ణవి (5వ తరగతి), శ్రావణిక (4వ తరగతి) మంజీరా నదిలో దూకారు. హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డుగా సరిత పనిచేస్తున్నారు. ఆధార్ కార్డు సవరణ కోసం



మెదక్‌కు వచ్చి నదిలో దూకినట్లు సమాచారం. మంజీరా నదిలో దూకుతున్నట్లు సరిత తన బంధువులకు ఫోన్ చేసి చెప్పింది. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఏడుపాయల వద్ద నది ఒడ్డున ముగ్గురి చెప్పులు, ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గజఈతగాళ్లతో రెండు గంటల పాటు గాలించినా వారి ఆచూకీ దొరకలేదు. చీకటి పడటంతో అధికారులు తాత్కాలికంగా గాలింపు చర్యలను నిలిపివేశారు. ఉదయం నుంచి మళ్లీ గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం..!
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237



# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి
- ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్



**చిన్నకోడూరు, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 27 (నమస్తే హైదరాబాద్):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ సూచించారు. యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని, వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయన కోరారు. మంగళవారం చిన్నకోడూరు రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయంపై దాని పరిణామాల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మీసం మహేందర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వినియోగాన్ని తగ్గిస్తూ తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా నష్టాలను తగ్గించు కోవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జయంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్, నవీన్, డైరెక్టర్లు భూపతి రెడ్డి, సలీమ్, అశోక్, మహిపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పరశురాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల రాజేష్, గొట్టిపర్తి చంద్, పంతం శ్రీనివాస్, అల్లీపూర్ ఉపసర్పంచ్ కొలన్‌పాక శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, కోరిమి రాజు, రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## 'రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి'




**రామగిరి, అక్టోబర్ 27 :** రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గౌరవ వేతనం, కమీషన్ పెంపుతో పాటు రేషన్ షాపులకు ఉచితంగా సరుకుల రవాణా, తూకంలో బియ్యం సరఫరా తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీలర్లు నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి రేషన్ డీలర్‌కు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం, క్వింటాల్‌కు రూ.300 కమీషన్ చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టం ప్రకారం రేషన్ దుకాణాల వద్దకే సరుకులను ఉచితంగా రవాణా చేసి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలని కోరారు. గోదాముల నుంచి రేషన్ షాపులకు సరఫరా చేసే బియ్యాన్ని ఖచ్చితమైన తూకంతో అందించాలని డిమాండ్ చేశారు. గత 20 నెలలుగా దొడ్డు బియ్యం నిల్వలు రేషన్ దుకాణాల్లోనే ఉండిపోవడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో క్వింటాల్ బియ్యంపై 10 శాతం తరుగు సడలింపు కల్పించాలని కోరారు.

# తుర్కపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్

- చిన్నారుల ఆరోగ్యం
- గర్భిణుల పోషణపై ప్రత్యేక దృష్టి



**మేడ్చల్ జిల్లా (నమస్తే హైదరాబాద్):** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార భద్రత, గర్భిణుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆయన తుర్కపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య, ఆరోగ్య, పోషకాహార సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారానికి సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార మెనూను పరిశీలించి, నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. కేంద్రంలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణను పరిశీలించడంతో పాటు చిన్నారులకు పోషకాహారంలో భాగంగా అందించే కూరగాయలను పప్పు మరియు గుడ్ల నిల్వలను తనిఖీ చేసి, వాటి లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న పోషకాహార సహాయం, ఆరోగ్య సేవల గురించి ఆరా తీశారు. గర్భిణులకు అవసరమైన పోషకాహారం సకాలంలో అందించడం, వారి ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపాలను నివారించేందుకు, తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య, పోషకాహార కార్యక్రమాల లక్ష్యం ప్రతి చిన్నారికి మెరుగైన ఆరోగ్యం, ప్రతి గర్భిణికి తగిన పోషకాహారం అందించడమేనని పేర్కొంటూ, ఆ లక్ష్య సాధనలో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డాక్టర్ కె. ఆనంద్ సూచించారు. ఆహార సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సభ్యుడు వంశీ సాధు కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, తెలంగాణ సమాజ అభ్యున్నతికి బీఆర్ఎస్ ఆస్ట్రేలియా చేస్తున్న కృషిని కేటీఆర్ అభినందించారు. విదేశాల్లో ఉంటూ పార్టీ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. తమ నాయకుడు కేటీఆర్ ఆస్ట్రేలియా బీఆర్ఎస్ బృందం చేస్తున్న సేవలను అభినందించడం ఎంతో సంతోషంగా, ప్రోత్సాహకరంగా ఉందని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులోనూ పార్టీ అభివృద్ధికి, తెలంగాణ సమాజ సేవకు మరింత అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కేటీఆర్‌ను వంశీ సాధు , దీక్షిత ,తమ కుటుంబ సభ్యులతో కలిశారు.

# బడులు పెట్టి చేతులు దులుపుకొంటే సరిపోదు.. రేవంత్ సర్కార్‌పై ఆకునూరి మురళి తీవ్ర విమర్శలు



**ఖమ్మం జిల్లా :** ఖమ్మం జిల్లాలో ఐదేళ్ల చిన్నారి ధనశ్రీ మృతి ఘటనపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో పిల్లలకు సరైన వసతులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. పిల్లల విద్య, భద్రత విషయంలో ప్రభుత్వానికి అవసరమైన నిబద్ధత కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా కేవీపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విషకీటకం కుట్టడంతో ఐదేళ్ల ధనశ్రీ మృతి చెందిన ఘటనపై మురళి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సారీ తల్లీ ధనశ్రీ.. నిన్ను ఈ ప్రపంచానికి దూరం చేసుకున్నాం. అన్ని బడుల్లో మంచి వసతులతో కూడిన ప్రీప్రైమరీ తరగతులు, గదులు ఉండి ఉంటే నువ్వు ఈ రోజు బతికి ఉండేదానివి" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల విద్య, భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్య అంశాలు కావాలని ఆకునూరి మురళి సూచించారు. కనీస సౌకర్యాలు లేని ప్రీప్రైమరీ పాఠశాలలను ప్రారంభించి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలోని 60 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా కమిషన్ సిఫార్సుల ప్రకారం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులతో తెలంగాణ ఫౌండేషన్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యా బడ్జెట్‌ను పెంచాలని, విద్యార్థుల సౌకర్యార్థం స్కూల్ బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణమే ఐదేళ్ల ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు. మరోవైపు, అంగన్‌వాడీ టీచర్ స్థానికంగా ఉండకపోవడం, నిర్లక్ష్యం కారణంగానే చిన్నారి మృతి చెందిందని స్థానికులు ఆరోపించారు. టీచర్‌పై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులతో కలిసి టేకులపల్లి రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ నిరసనకు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

## హైదరాబాద్‌లో ఆపరేషన్ 'కవచ్'.. పోలీసుల విస్తృత తనిఖీలు




**హైదరాబాద్:** భాగ్యనగరంలో ఆపరేషన్ 'కవచ్' ఉత్కంఠ రేపుతోంది. పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు నగరంలో భారీ భద్రతా ఆపరేషన్‌ను చేపట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్ల డీసీపీలు, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ కవచ్ కొనసాగుతోంది. నగరంలోని ప్రతి ప్రధాన కూడలి వద్ద పోలీసు సిబ్బంది భారీగా మోహరించారు. అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను, వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. పత్రాలు లేని, సరికాని నంబర్ ప్లేట్లు ఉన్న వందలాది వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజులుగా నగరంలో చోటుచేసుకున్న వరుస హత్యలు, నేరాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నేరాల కట్టడి, రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆపరేషన్ కవచ్ చేపట్టారు. ప్రజల భద్రత కోసమే ప్రత్యేకంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## హెలికాప్టర్ మంత్రులకు నీళ్ల సోయి లేదు



**దేవరకొండ, అక్టోబర్ 27 :** రాష్ట్రంలో వచ్చిన కరువు ఎల్ నినో వల్ల కాదని, అది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నీళ్ల సోయి లేక కరెంట్ ఇయ్యలేని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని స్కామ్ లతోనే రాష్ట్ర పాలన సాగుతుందన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కన్నెపల్లి పుంపు హౌస్ నుండి నీళ్లు తెచ్చే సోయి లేదు. డిండి ప్రాజెక్టు కింద రైతుల పంటలు ఎండిపోతుంటే ఇక్కడ ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలకు పట్టింపు లేదు. కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంట్ ఇపుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇస్తలేదో సమాధానం చెప్పాలి. కనీసం నీళ్లు ఎక్కడ నుండి తేవాలో కూడా తెలియని దద్దమ్మలు ఉన్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని స్కామ్ లే తప్పా స్కీమ్ లు లేవన్నారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్‌ను కోరుకుంటున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. అర్హత ఉండి నమోదు కానీ వారిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, రాకేష్ రెడ్డి, చింతల వెంకటేశులు, బిల్యానాయక్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, వెంకట్ రెడ్డి, వల్లపు రెడ్డి, టీవీఎన్ రెడ్డి, ఆంజనేయులు, లోక్య నాయక్, శంకర్ నాయక్, సర్వయ్య, రవి, రాజు, కృష్ణ, రమేష్, చిరంజీవి, వెంకటేశ్వర్ రావు, దస్రూ నాయక్, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోపాల్ గౌడ్ ఉన్నారు.

# తెలంగాణపై అర్నబ్ తుపాను ప్రభావం - ఆ 4 ఉమ్మడి జిల్లాల్లో అతి భారీ వర్షాలు



**హైదరాబాద్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను తెలంగాణలో మంగళవారం నుంచి ప్రభావం చూపే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నేడు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. 28వ తేదీన తీరం దాటే అవకాశాలసూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించిన వాతావరణ శాఖ, గురువారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 28వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్-యానాం ప్రాంతాల్లో తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. అనంతరం ఉత్తర దిశగా ఈ తుపాను ప్రయాణిస్తుందని నిపుణులు, శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు." బంగాళాఖాతంలో అతి తీవ్ర తుఫాన్ అర్నాబ్ కొనసాగుతుంది. ప్రస్తుతం అదే ప్రాంతంలో గంటకు 20 కిలో మీటర్ల వేగంతో కదులుతుంది. పశ్చిమ వాయివ్య దిశగా కదులుతుంది. ప్రస్తుతం ఏపీలోని విశాఖపట్నంకి దక్షిణ ఆగ్నేయ దిశల్లో 220 కి.మీ., కాకినాడకి తూర్పు ఆగ్నేయ దిశల్లో 220 కి.మీ. దూరంలో కొనసాగుతుంది. ఈ అతి తీవ్ర తుఫాన్ అర్నాబ్ రేపు ఉదయం బాపట్ల విశాఖపట్నం మధ్య యానాం దగ్గర తీరందాటే అవకాశం ఉంది. తీవ్ర తుఫాన్ ప్రభావంతో రేపు తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి" - అర్నబ్ తుపాను తీరం దాటనుండడంతో భారీ గాలుల ముప్పుతో కుండపోత వర్షం పడే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఎల్?నినో విలయతాండవంతో అన్ని రిజర్వాయర్లలో నీటి మట్టాలు డెడ్? స్టోరేజీకి చేరుతున్నాయి. ఈ సమయానికి 400కు పైగా టీఎంసీలు ఉండాల్సిన పరిస్థితుల్లో కేవలం 200 టీఎంసీలే ఉన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించారు. ఈ తుపానుతో ప్రయోజనం ఉంటుందా? అని రైతాంగం ఎదురుచూస్తోంది.

## స్థానిక ఎన్నికలకు ఐక్యంగా వెళ్తున్నాం: బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్



**అమరావతి, అక్టోబర్ 27:** 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో మంచి వాతావరణంలో స్థానిక ఎన్నికలకు వెళ్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. ఈరోజు (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. కింది స్థాయిలోనూ సమన్వయంతో సీట్లు సర్దుబాటు చేసుకుని ఎన్నికల బరిలో నిలిచామని చెప్పారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఏకతాటిపైకి వచ్చామన్నారు. కూటమికి బీటలు వాలుతుందేమో అని ప్రత్యర్థుల ఆశలకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. కూటమి ఐక్యతతోనే సూపర్ ఎలనినోతో పాటు ఎన్నో సవాళ్లు అధిగమించి సుపరిపాలన అందిస్తున్నామని చెప్పుకొచ్చారు.అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో స్థానిక ఎన్నికలకు వెళ్తున్నామని మాధవ్ అన్నారు. ఇందుకు అందరి ఆశీస్సులు కావాలని కోరారు. స్థానిక ఎన్నికలు ఎంతో కీలకమైనవన్నారు. కూటమి మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారన్నారు. మూడు పార్టీల మధ్య సమన్వయం చాలా గొప్పదని చెప్పుకొచ్చారు. అందరం ఒక్కతాటిపైకి వచ్చి నిర్ణయాలు తీసుకున్నామని.. సార్వత్రిక ఎన్నికలలాగే ఐక్యంగా ముందుకెళ్తామని పీవీఎన్ మాధవ్ వెల్లడించారు.

## స్థానికాల్లోనూ అదే స్ఫూర్తి.. కూటమిని గెలిపించండి

**అమరావతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని ప్రజలను కోరిన చంద్రబాబు, పవన్ టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తయిందని వెల్లడి సీట్లు దక్కని వారికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటామంటూ పవన్ కల్యాణ్ హామీ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని నేతల వెల్లడి ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రం ముందుకు సాగుతోందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తిని ప్రదర్శించి, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్డీఏ భాగ స్వామ్య పక్షాల నేతలు మీడియా సమావేశం నిర్వహించి, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకు ప్రజల సంపూర్ణ మద్దతు అవసరమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ కొంత క్లిష్టంగా ఉంటుందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సుదీర్ఘ అనుభవంతో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు. రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీలు సర్దుకుపోయాయని, క్షేత్రస్థాయిలోనూ కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. సీట్లు దక్కని వారికి భవిష్యత్తులో తప్పకుండా న్యాయం చేసే బాధ్యతను కూటమి తీసుకుంటుందని పవన్ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో, పారిశ్రామి కవేత్తల్లో ఉన్న నమ్మకం వల్లే రాష్ట్రానికి పెట్టుబ డులు వెల్లువెత్తుతున్నాయని పవన్ అన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం చంద్రబాబు సమర్థ నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. 'పల్లె పండుగ 1.0, 2.0', 'అడవితల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.30 వేల కోట్లతో 3.20 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేధింపులకు గురైన ఉద్యోగులకు రూ.30 వేల కోట్ల బకాయిలు చెల్లించామని, గంజాయిపై ఉక్కుపాదం మోపామని స్పష్టం చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీప్రభుత్వంపై ప్రజల్లో, పారిశ్రామి కవేత్తల్లో ఉన్న నమ్మకం వల్లే రాష్ట్రానికి పెట్టుబ డులు వెల్లువెత్తుతున్నాయని పవన్ అన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 25 శాతం ఎలను నిలబెట్టుకుంటున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో చూపిన ఆదరణనే స్థానిక ఎన్నికల్లోనూ గెలిపించాలని ఆయన కోరారు.




## 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది:

**అమరావతి:**రాష్ట్ర వ్యాప్తంగా అర్నబ్ హై అలర్ట్ కొనసాగుతోంది. ఈ క్రమం లోనే అతి తీవ్రతుపాను 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు రాష్ట్ర యం త్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగ లపూడి అనిత స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్య మని తెలిపారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అత్యవసర సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు: ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలను అవసరమైనప్పుడు వెంటనే తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 1070, 112ను సంప్రదించాలని సూచించారు.నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలి: మంత్రి గొట్టిపాటిఆర్నబ్ తుపాను వేళ విద్యుత్ శాఖలో నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవి అధికారులను ఆదేశించారు. ఎక్కడ విద్యుత్ స్తంభాలు కూలిపోయినా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టేందుకు తగినన్ని స్తంభాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావం లేని ప్రాంతాల నుంచి సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు తరలించి అందుబాటులో ఉంచాలని సూచించారు. నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ విద్యుత్ వ్యవస్థకు జరిగే నష్టాన్ని వీలైనంత తగ్గించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని, ఎక్కడా ప్రాణనష్టం సంభవించకుండా సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని మంత్రి గొట్టిపాటి రవి ఆదేశించారు. తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. మనమిత్ర నెంబర్ 9552300009 నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేసి సేవల జాబితాలో అర్నబ్ సైక్లోన్ రిజిస్ట్రేషన్ ఆప్షన్లను వరుసగా ఎంపిక చేసుకోవాలి. అక్కడ పేరు, జిల్లా, మండలం వివరాలతో పాటు సమస్యను నమోదు చేయాలి. సమస్యకు ఫొటోలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు.




## స్థానిక ఎన్నికలు.. సుప్రీంకోర్టులో వైసీపీకి ఎదురుదెబ్బ



**ఢిల్లీ, అక్టోబరు 27 :** సుప్రీంకోర్టులో వైసీపీకి ( ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ గడువును పెంచాలన్న వైసీపీ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ ఎన్నికలపై వైసీపీ పిటిషన్‌పై విచారణను ముగించింది. గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తాము పాటించామని ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. నామినేషన్ల సమయం ముగిసినందున 'ఇక ఎన్నికల్లో పోటీచేయాలి.. ఆల్ ది బెస్ట్' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించా రు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఆ ఫుటేజ్‌ను కూడా భద్రపరచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. నామినేషన్లు వేయడానికి ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వట్లేదని వైసీపీ తరపు న్యాయవాది మణిందర్ సింగ్ న్యాయస్థానానికి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తీసుకున్న చర్యలను సుప్రీంకోర్టుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నివేదించింది. ఎన్నికల కమిషన్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.

## జగన్ కంచుకోట బద్దలు.. పులివెందులలో టీడీపీ ఏకగ్రీవాలు!



**కడప జిల్లా, అక్టోబర్ 27:** స్థానిక ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్ కంచుకోట పులివెందులను టీడీపీ బద్దలు కొట్టింది. ఆ నియోజకవర్గ పరిధిలో 65 ఎంపీటీసీ స్థానాలు ఉంటే అందులో 64 స్థానాలను ఏకగ్రీవంగా గెలుచుకుంది. అలాగే 7 జడ్పీటీసీ స్థానాల్లో మూడు తన ఖాతాలో వేసుకుంది. వేంపల్లి మండలంలో 18 ఎంపీటీసీ స్థానాల్లో 17 గెలుపొందింది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో 40 వార్డులకు 20 వార్డులను టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది.

## సీట్ల సర్దుబాటు పూర్తి.. బీఫామ్ ఇచ్చిన వారే అభ్యర్థులు

**అమరావతి, అక్టోబర్ 27:**

అభివృద్ధి విషయంలో ఛాలెంజింగ్‌గా పనిచేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. క్లిష్ట పరిస్థితుల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని తెలిపారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయన్నారు. రాష్ట్రానికి స్థానిక సంస్థలు చాలా కీలకమైనవని వెల్లడించారు. సీట్ల సర్దుబాటు సవాల్ లాంటిదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో సీట్ల సర్దుబాబు చాలా చక్కగా చేసినట్లు చెప్పారు. అందరం కూర్చుని లిస్ట్ ఫైనలైజ్ చేశామని.. తాము బీఫామ్ ఇచ్చిన వారు మాత్రమే అభ్యర్థులని స్పష్టం చేశారు. మిగిలిన వారు ఉపసంహరించుకోవాలని కోరారు.జనసేన నుంచి తప్పనిసరిగా పార్టీ పరంగా న్యాయం చేస్తామని పవన్ హామీ ఇచ్చారు. కూటమి స్ఫూర్తిని అర్థం చేసుకుని అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని.. కూటమికి తోడుగా నిలబడాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసేందుకు తోడ్పాటు అందించాలని అన్నారు. సీట్ల సర్దుబాటుపై అందరికీ సర్దిచెప్పామని.. ఏకాభిప్రాయంతో ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి చూపిన ఐక్యత మరోసారి చూపాలన్నారు.కూటమి సర్దుబాటు సమయంలోనే ఆర్నబ్ తుఫాన్ వచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంత బిజీగా ఉన్నా కూడా సీఎం తుఫాన్‌పై సమీక్షలు చేశారని అన్నారు. సంక్షోభం సమయంలో చంద్రబాబు పనిచేసే తీరు అందరికీ స్ఫూర్తినిస్తున్నందన్నారు. తుఫాన్‌పై తన పరిధిలో కూడా కొన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అడవితల్లి బాట రెండు దశలు పూర్తయ్యాయని.. రూ.3,458కోట్లతో 3,638కి.మీ. రోడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పంచాయతీరాజ్‌లో లక్షన్నర కోట్లతో అభివృద్ధి చేశామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



## 'ప్రాణనష్టం జరగకుండా చూడాలి'.. ఆర్నబ్ తుఫాన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు

**అమరావతి, అక్టోబర్ 27:**

ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. (మంగళవారం) శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, వరద ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.మూడు జిల్లాల్లో 24 గంటల పాటు కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని మంత్రి అన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, అపరాల పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని.. కల్లాల్లోని ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరచాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అరటి, బొప్పాయి, కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చూడాలని.. పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి పశుగ్రాసం, అత్యవసర సహా యక పరికరాలను సిద్ధంగా ఉంచాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. తుఫాన్ తగ్గిన వెంటనే గ్రామాలవారీగా పంట, ఆస్తినష్టం అంచనాలు చేపటాలని. రైతులకు అధికారులు, సిబ్బంది అండగా నిలవాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు.



## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు.. రాజ్ కసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కసిరెడ్డి అరెస్ట్ విధానం, ప్రొడక్షన్ వారెంట్‌పై ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. కసిరెడ్డికి ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌లో జోక్యానికి నిరాకరించింది. విచారణ పూర్తయ్యే వరకు నిందితుడు దేశం విడిచి వెళ్లకూడదని, పోలీసు దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాలంటూ సుప్రీంకోర్టు షరతు విధించింది. 'అరెస్టు చేయబోము' అని కోర్టులో హామీ ఇచ్చిన తర్వాత కూడా ప్రొడక్షన్ వారెంట్ జారీ చేయడంపై సుప్రీంకోర్టులో తీవ్ర వాదనలు జరిగాయి పోలీసులు నేరుగా చేసే అరెస్ట్‌కు, కోర్టు జారీ చేసే ప్రొడక్షన్ వారెంట్‌కు తేడా ఉందని ధర్మాసనం తెలిపింది. ముందస్తు అనుమతి లేకుండా మళ్లీ అరెస్ట్ చేయకూడదన్న హైకోర్టు తీర్పులోని పేరా–23 నిబంధనలను న్యాయస్థానం సమర్థించింది. నిందితుడు విచారణకు సహకరించకపోతే బెయిల్ రద్దు కోసం కోర్టును ఆశ్రయించే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది.

# టీమిండియాకు వజ్రంలాంటోడు దొరికాడు



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా యువ ఆటగాళ్లు అంచనాలకు మించి రాణిస్తూ క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలో నమన్ బ్యాట్‌తో తన సత్తాను చాటాడు, మూడో టీ20లోనూ తన జోరును కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో, టీమిండియా మాజీ కెప్టెన్ అజింక్య రహానే యువ ఆటగాళ్ల ప్రదర్శనపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోనీ లివ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన నమన్ ధీర్, అభిషేక్ శర్మల గురించి ప్రస్తావించారు.నమన్ ధీర్ ప్రదర్శన పట్ల రహానే ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. నమన్ ధీర్ రూపంలో భారత్‌కు ఒక అరుదైన వజ్రం దొరికిందని రహానే కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఉండే నమన్ ధీర్ మైండ్‌సెట్ తనకు బాగా నచ్చిందని ఆయన అన్నారు. నిజంగా అతడి రూపంలో భారత జట్టుకు ఒక వజ్రం లాంటి ప్లేయర్ దొరికాడని, మునుముందు మ్యాచుల్లో అతడు గొప్ప ఫినిషర్‌గా ఎదుగుతాడని, అంతేకాకుండా మంచి ఆల్‌రౌండర్‌గా తనవంతు టీమిండియాకు కృషి చేస్తాడని రహానే విశ్వాసం వ్యక్తం చేశారు. నమన్ నిలకడైన ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయుక్తమని ఆయన అభిప్రాయపడ్డారు.అతను అన్న మాటలు గుర్తొచ్చాయి.. అందుకే అంతగా కసిగా చితక్కొట్టా..!ఇక, మూడో టీ20లో మరో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రదర్శన పైన అందరి కళ్ళు ఉన్నాయని రహానే పేర్కొన్నారు. ఇప్పటివరకు తొలి రెండు మ్యాచ్‌లలో నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని బలంగా భావిస్తోంది. సిరీస్ విజయం కోసం అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడాలని రహానే కోరుకున్నారు. అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడని, అయితే ఈ టూర్‌లో ఇంకా అతని నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ రాలేదని రహానే అన్నారు. అభిషేక్ శర్మ ఆరంభంలోనే పరుగులు సాధిస్తే టీమిండియాకు చాలా మంచిదని, అది జట్టుకు బలమైన పునాది వేస్తుందని ఆయన చెప్పారు. సంజు కూడా మంచి టచ్‌లో ఉన్నారని, తొలి టీ20లో ఇప్పటికే కీలక ఇన్నింగ్స్ ఆడాడని రహానే గుర్తుచేశారు. ఇప్పుడు అభిషేక్ శర్మ కూడా 50కి పైగా పరుగులు సాధిస్తే భారత్‌కు తిరుగు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నమన్ ధీర్ నుంచి మరోసారి మంచి నాక్ ఆశిస్తున్నానని రహానే పేర్కొన్నారు.కాగా, వెల్లింగ్టన్ వేదికగా జరిగే మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, సిరీస్‌ను నిలబెట్టుకోవాలని న్యూజిలాండ్ కూడా తీవ్రంగా ప్రయత్నించే అవకాశం ఉంది. దీంతో మూడో టీ20 హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది, ఈ మ్యాచ్‌లలో యువ ఆటగాళ్ల ప్రదర్శన కీలకం కానుంది. రహానే వ్యాఖ్యలు యువ ఆటగాళ్లకు మరింత ప్రోత్సాహాన్ని అందించనున్నాయి.

# ఈ-ముద్ర సంస్థలో భద్రతా లోపాలపై మరో అప్డేట్.. అసలు ఏం జరిగింది..?




ఈ-ముద్ర సంస్థకు చెందిన పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవస్థలో భద్రతాపరమైన ఘటనలు చోటుచేసుకున్నట్లు వస్తున్న వార్తలు కలకలం రేపుతున్నాయి. సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చనే జరుగుతోంది. ఈ క్రమంలో ఈ ఘటనపై మరో అప్డేట్ వచ్చింది. ఈ-ముద్ర సంస్థలోని భద్రతా లోపాలు చోటుచేసుకున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించి. దీనిపై దర్యాప్తు చేపట్టేందుకు ఒక ప్రత్యేక టీమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ సంస్థ ప్రధానంగా డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు, మాఅస్త్రఅ సేవలు అందిస్తోంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖపరిధిలోని కంట్రోలర్ ఆఫ్ సర్టిఫైయింగ్ అథారిటీస్ (జజూా) ఆధ్వర్యంలో ఈ సేవలను ఆ సంస్థ నిఅందిస్తో ంది.ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ వెబ్ బ్రౌజర్లు, ఆపరేటింగ్ సిస్టమ్‌లుకు డిజిటల్ సర్టిఫికెట్లను కూడా ఈ-ముద్ర సంస్థ జారీ చేస్తోంది. వెబ్‌సైట్లతో పాటు సాఫ్ట్‌వేర్, ఆన్‌లైన్ సమాచారానికి భద్రతను అందించడంలో ఈ సర్టిఫికెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్లు స్వతంత్ర ఆడిట్‌లు నిర్వహించే సేవలు కూడా ప్రధానంగా అందిస్తోంది. అయితే స్వతంత్ర ఆడిట్లు నిర్వహించే విభాగంలో భద్రతా లోపలు బయటపడ్డాయని వార్తలు వస్తున్నాయి. దీనితో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖకు అందించే సేవలతో సంబంధం లేదని అంటున్నారు. దీని ప్రభావంతో భారత్‌లోని వెబ్ సైట్లు, అప్లికేషన్లపై ఉండదని చెబుతోంది. ఈ భద్రతా లోపాలను నివారించేందుకు కేంద్రం మంత్రిత్వశాఖతో కలిసి ఈ-ముద్ర పనిచేస్తోంది. భద్రతా లోపాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించగా.. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలను బయటకు రానన్నాయి.

అసలు వివాదం ఏంటి..?ఈ-ముద్ర అనేది భారత్‌కు చెందిన ఒక ప్రముఖ సైబర్ సెక్యూరిటీ కంపెనీ. వెబ్ సైట్లు, ఆన్‌లైన్ సేవలకు డిజిటల్ సర్టిఫికేట్లను ఇది జారీ చేస్తోంది. అలాగే డిజిటల్ గుర్తింపు, అథెంటికేషన్‌కు సంబంధించిన సేవలు అందిస్తోంది. ఈ సర్టిఫికేట్లు వెబ్‌సైట్లకు

## ఒకే ఈవెంట్‌లో మూడు పతకాలు.. పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా




జపాన్‌లో జరుగుతున్న 2026 పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. మూడో రోజు కూడా పతకాల వేట కొనసాగిస్తూ భారత్ తన ఖాతాలో 47 పతకాలు వేసుకుంది. ఇందులో 12 స్వర్ణాలు, 17 రజతాలు, 18 కాంస్యాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో ఐదో స్థానానికి చేరుకుంది. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలో భారత క్రీడాకారులు వరుస విజయాలతో ఆకట్టుకుంటున్నారు. ఒకే ఈవెంట్‌లో మూడు పతకాలు సాధించడం, హైజంప్‌లో గేమ్స్ రికార్డు నెలకొల్పడం ప్రత్యేకతగా నిలిచాయి. 2.05 మీటర్ల జంప్‌తో ప్రవీణ్ కుమార్‌కు స్వర్ణంపురుషుల హైజంప్ ౬64 విభాగంలో భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ 2.05 మీటర్ల ఎత్తు దూకి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ప్రదర్శనతో పారా ఆసియా క్రీడల రికార్డును కూడా తిరగరాశాడు. ఇదే విభాగంలో భారత్‌కు చెందిన బంటి 1.92 మీటర్లు దూకి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. దీంతో ఒకే ఈవెంట్‌లో భారత్‌కు స్వర్ణం, రజతం రెండూ దక్కాయి. మరోవైపు పురుషుల షాట్‌పుట్ ఖీ46 విభాగంలో సచిన్ ఖిలారీ 15.87 మీటర్ల దూరం గుండు విసిరి స్వర్ణం సాధించాడు. మహ్మద్ యాసిర్ 15.06 మీటర్లతో రజతం, ప్రవీణ్ 14.94 మీటర్లతో కాంస్యం గెలుచుకున్నారు. ఈ విభాగంలోని మూడు పతకాలూ భారత అథ్లెట్లకే దక్కడం విశేషం.ఆయుష్ వర్మకు స్వర్ణంపురుషుల షాట్‌పుట్ ఖీ53 ఫైనల్లో ఆయుష్ వర్మ 8.16 మీటర్ల దూరం గుండు విసిరి బంగారు పతకం అందుకున్నాడు. ఇదే పోటీల్లో అతడికి ఇది రెండో పతకం. అంతకుముందు జావెలిన్ త్రో ఖీ53/54 విభాగంలో కాంస్యం సాధించాడు. మహిళల షాట్‌పుట్ ఖీ34 విభాగంలో భారత అథ్లెట్ భాగ్యశ్రీ జాదవ్ 8.19 మీటర్ల దూరం గుండు విసిరి రజతం గెలుచుకుంది. పురుషుల 100 మీటర్ల ౬35 పరుగులో అనుభవ్ చౌదరి 12.72 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం సాధించాడు. ఈ ప్రదర్శన అతడి వ్యక్తిగత అత్యుత్తమ సమయంగా కూడా నిలిచింది.ఆర్చరీలో శీతల్ దేవి, పాయల్

# ఫ్లిప్‌కార్ట్‌లో చీర రిటర్న్ చేయబోయి భారీ మోసం.

ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని భారీగా డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళకు ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేసిన చీరను తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలనుకున్న ఆమె.. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని ఏకంగా రూ.99,518 కోల్పోయింది. అసలు ఏం జరిగిందంటే? రూ.674 చీర కొనుగోలు.. రీఫండ్ కోసం ఎదురుచూపులు:ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే మహిళ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.674 విలువైన చీరను కొనుగోలు చేసింది. అయితే ఆ చీర ఆమెకు నచ్చకపోవడంతో తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం రిటర్న్ రిక్వెస్ట్ పెట్టింది. ఏడు రోజులు గడిచినా ఆమె ఖాతాలో రీఫండ్ డబ్బులు జమ కాలేదు. దీంతో ఆర్డర్‌కు సంబంధించిన నంబర్‌కు ఫోన్ చేసి తన డబ్బుల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించింది. ఇదే ఆమెకు పెద్ద సమస్యగా మారింది.స్క్రీన్ షేర్ చేయించుకుని.. ఖాతా ఖాళీ!రీఫండ్ ఇప్పిస్తామని చెప్పిన సైబర్ నేరగాళ్లు ఆమెను నమ్మించారు. డబ్బులు తిరిగి రావాలంటే మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయాలని, ఫోన్‌కు వచ్చిన గిఫ్ట్ కార్డు కూపన్‌ను ఓపెన్ చేయాలని సూచించారు. వారి మాటలు నమ్మిన ఆకాంక్ష అలా చేయడంతో నేరగాళ్లు ఆమె మొబైల్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆమె బ్యాంకు ఖాతా నుంచి విడతల్లో డబ్బులు మాయమయ్యాయి.




మొదటిసారి రూ.10,000, రెండోసారి రూ.10,000, మూడోసారి రూ.19,999, నాలుగోసారి రూ.55,000, ఐదోసారి రూ.4,495 చొప్పున డబ్బులు కట్ అయ్యాయి.మొత్తంగా రూ.99,518 ఆమె ఖాతా నుంచి మాయమయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బులు:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలిసిన వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన ఘటనపై కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు తెలుస్తోంది.

# 8 బంతుల్లో 4 పరుగులు.. ఆ ట్రిక్ మిస్ అయిందిగా.



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉంది. రెండో టీ20లో టీమిండియా విజయం సాధించినా.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మాత్రం బ్యాటింగ్‌లో పెద్దగా అవకాశం దక్కలేదు. కేవలం 8 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 4 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వైభవ్ ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. కొత్త పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతడిలో కొంత ఆందోళన కనిపించిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.వైభవ్ వరుసగా 8 బంతులు ఎదుర్కొన్నా షాట్లలో సరైన టైమింగ్ కనిపించలేదని అశ్విన్ పేర్కొన్నాడు. అలాంటి సమయంలో ప్రతి బంతినీ బౌండరీకి తరలించాలనే ఆలోచనకు బదులుగా స్ట్రైక్ రొటేట్ చేయాలని వైభవ్‌కు సూచించాల్సిందని తెలిపాడు.ఎక్కువమంది చదివినది: ×చీణ జం ఛ్రీ: కివీస్‌తో వన్డే సిరీస్.. బుల్లెట్ షాట్లతో కోహ్లీ లోడింగ్.. రోకో జోడీ బయల్దేరేది ఎప్పుడంటే?"వైభవ్ ప్రశాంతంగా కనిపించలేదు. అతడికి స్ట్రైక్ రొటేట్ చేయమని చెప్పాల్సింది. ఆ ట్రిక్ మిస్ అయింది" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పాడు.యువ ఆటగాడికి ఇదొక విలువైన పాఠం..వైభవ్‌కు ఈ ఇన్నింగ్స్ ఒక మంచి పాఠంగా ఉపయోగపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. విదేశీ పర్యటనల్లో పరిస్థితులను అర్థం చేసుకోవడం యువ బ్యాటర్‌కు అంత సులభం కాదని చెప్పాడు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు జింబాబ్వే టూర్‌లో కూడా వైభవ్ సీనియర్ టీమిండియాతో అనుభవం సంపాదిస్తున్నాడని గుర్తు చేశాడు. ఇలాంటి ప్రతి మ్యాచ్ అతడి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు.వైభవ్‌పై తొందర అవసరం లేదు..వైభవ్‌ను వెంటనే ప్రతీ మ్యాచ్‌లో ఆడించాలనే ఒత్తిడి టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఉండకూడదని అశ్విన్ స్పష్టం చేశాడు. సంజూ శాంసన్ (ఝఅయిబ ఝఎంశీఅ), అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు

# మహిళలకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. రికార్డు స్థాయిలో ధరలు దిగి రావడంతో కొనుగోలుదారులకు భారీ ఊరటనిచ్చాయనే చెప్పాలి. తాజాగా అక్టోబర్ 22న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 వద్ద ట్రేడవుతోంది. అదే వెండి ధర కిలోకు రూ.2,29,900 వద్ద కొనసాగుతోంది.

బుధవారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 509 మేర తగ్గి రూ. 1,46,010కి చేరింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో, డిసెంబర్ డెలివరీ బంగారం ధర 10 గ్రాములకు రూ. 509 (అంటే 0.35 శాతం) తగ్గి రూ. 1,46,010 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడ్‌లో కిలో వెండి ధరలు రూ. 2,124 మేర తగ్గి రూ. 2,09,361కి చేరాయి.

ప్రధాన నగరాల్లో ధరల వివరాలు: హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉందివిజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,220 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,040 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,890 ఉంది.అమెరికన్ డాలర్ బలపడటం కూడా బంగారానికి ఒక సవాలుగా నిలుస్తుంది. డాలర్ బలపడటం వల్ల, ఇతర కరెన్సీలలో బంగారం కొనుగోలు చేసే పెట్టుబడిదారులకు అది మరింత ఖరీదైనదిగా మారవచ్చు. ఇది అంతర్జాతీయ డిమాండ్‌పై ప్రభావం చూపవచ్చు.



# విరోష్ జంటకు ఓవైపు కొండంత ప్రేమ.. మరోవైపు సముద్రమంత పగ

వదినమ్మా అంటూ ఆప్యాయంగా పిలిచే అభిమానం ఒకవైపు.. ఇష్టమొచ్చిన రీతిలో ట్రోల్స్ చేస మూక మరోవైపు.. ఈ బరెండింటి మధ్య నేషనల్ క్రష్ రష్మిక జంట క్రష్ అవుతోందా..? అంటే అవుననే అంటోంది ఆ జంట..ఆజంటను విపరీతంగా అభిమానంచే విరోష్ టీమ్... అందుకే ఇష్యూ సైబర్ క్రైమ్ దాకా వెళ్లింది... ఇష్టారీతిన కామెంట్స్ చేసినవారిని శిక్షించాలని ఫిర్యాదు చేసేదాకా రచ్చ చేసింది. ప్రేమిస్తే ఇంత గాఢంగా ప్రేమిస్తారా? ద్వేషిస్తే మాత్రం ఎందుకింతగా వెంటపడతారు? విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట విషయంలో ఇప్పుడు సోషల్ మీడియాలో జరుగుతున్నదిదే.

ఒక టాక్ షోలో ఇద్దరూ మనసు విప్పి మాట్లాడితే.. కొందరు అభినందించారు.. మరికొందరు ట్రోలింగ్‌కు దిగారు. ప్రేమ ఎలా మొదలైంది? పెళ్లి గురించి ఎవరు ఎవరికి ప్రపోజ్ చేశారు? రష్మిక హిందీ మాట్లాడిన విధానంపైనా వదల్లేదు ట్రోలర్స్. ఇలా ప్రతి విషయాన్నీ పట్టుకుని కామెంట్లతో తమ మూర్ఖత్వాన్ని చూపించారు. కానీ ఈసారి రష్మిక సైలెంట్‌గా ఉండలేదు. తనను ప్రేమించే వాళ్లకే కాదు.. తనను ట్రోల్ చేసేవాళ్లకూ స్వీట్‌గా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చేసారు. విజయ్‌ను పెళ్లి చేసుకోవాలనే నిర్ణయం వెయ్యిసార్లు చెప్పాల్సి వచ్చినా చెబుతానంటూ తన ప్రేమను ఓపెన్‌గా బయటపెట్టారు.ఒక ఇంటర్వ్యూ.. కొన్ని వ్యక్తిగత విషయాలు.. అంతే.. సోషల్ మీడియాలో ట్రోలర్స్‌కు పని దొరికింది. విజయ్ దేవరకొండ, రష్మిక జంటపై ఇష్టమొచ్చినట్లు కామెంట్లతో రెచ్చిపోయారు. విజయ్-రష్మిక ఇద్దరూ తమ జీవితానికి సంబంధించిన విషయాలను సరదాగా పంచుకుంటే.. వాటిని పట్టుకుని విమర్శలతో విరుచుకుపడ్డారు. దీనిపై రష్మిక అసహనం వ్యక్తం చేస్తూనే, తన ప్రేమ, పెళ్లి, ఎంత బలమైనవో చెప్పుకొచ్చారు. తనను ప్రేమించే వాళ్ల అభిమానం తనకు తెలుసని.. తనను ఇష్టపడని వాళ్ల అభిప్రాయాలూ తెలుసని చెప్పిన ఆమె, కొన్ని కామెంట్లు చదివితే ఆశ్చర్యం వేసిందని, అయినా ఇలాంటి ట్రోల్స్ తమ జంటను కుంగదీయవని చెప్పుకొచ్చారు. అంతేకాదు అప్పుడప్పుడు వాటిని చదివి నవ్వుకుంటానంటూ సెటైర్ వేశారు రష్మిక.ఇక విజయ్‌తో తన ప్రేమ గురించి రష్మిక చెప్పిన మాటలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తమ పెళ్లి నిర్ణయం వెనుక సినిమాల్లో చూపించినట్టుగా భారీ ప్రపోజల్ లాంటిదేమీ కాదని, ఇద్దరం సమయం తీసుకుని, అర్థం చేసుకున్నాకే పెళ్లి చేసుకున్నామన్నారు. జీవితంలో ఎదురయ్యే సంతోషాలు, ఒత్తిళ్లు, ఎత్తుపల్లాల గురించి ఆలోచించే అడుగులు వేశామన్నారు. ప్రేమను నిరూపించడానికి మోకాలిపై కూర్చుని రింగ్ తొడగడమే మార్గం కాదని, అది కేవలం ఒక అందమైన సంప్రదాయం మాత్రమేనంది రష్మిక. అయినా తాను పెళ్లి చేసుకున్న వ్యక్తినే ప్రేమించకపోతే, అసలు ఆ పెళ్లికి అర్థమేంటని ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసింది రష్మిక. రష్మిక ట్రోలర్స్‌కు తనదైన శైలిలో సమాధానం ఇస్తే.. విజయ్ దేవరకొండ మాత్రం చాలా గట్టిగా ఇచ్చిపడేశాడు. తాను, రష్మిక ఒకవైపు.. ప్రపంచమంతా మరోవైపు, ఎవరో పెట్టిన కామెంట్ల వల్ల తమ బంధంలో బలం ఏమాత్రం తగ్గదన్నాడు విజయ్‌రష్మిక మాటల్లో ప్రేమతో పాటు ట్రోలింగ్‌పై కోపం కనిపిస్తే.. విజయ్ రియాక్షన్‌లో భర్తగా ఆమెకు అండగా నిలబడే ధైర్యం కనిపించింది. విజయ్- రష్మిక జంటకు అభిమానులు కోట్లలో ఉన్నారు. అలాగే వారికున్న ట్రోలర్స్ కూడా

# సినిమాలో పద్ధతిగా.. బయటేమో మోడ్రన్‌గా

తలైవా రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'జైలర్ 2'. సుమారు మూడేళ్ల క్రితం వచ్చి బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టిన 'జైలర్' సినిమాకు ఇది సీక్వెల్. మొదటి పార్ట్ ను తెరకెక్కించిన నెల్సన్ కుమారే రెండో భాగానికి కూడా దర్శకత్వం వహించాడు. దసరా కానుకగా అక్టోబర్ 15న థియేటర్లలో రిలీజైన 'జైలర్ 2' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పటికే జైలర్ 2 సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా వసూలు చేసింది. ప్రస్తుతం కలెక్షన్స్ ట్రెండ్ చూస్తుంటే తమిళంలో 1000 కోట్ల కలెక్షన్లు సాధించిన మొదటి సినిమాగా రజనీకాంత్ జైలర్ 2 నిలుస్తుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇప్పటికే జైలర్ 2 సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా వసూలు చేసింది. ప్రస్తుతం కలెక్షన్స్ ట్రెండ్ చూస్తుంటే తమిళంలో 1000 కోట్ల కలెక్షన్లు సాధించిన మొదటి సినిమాగా రజనీకాంత్ జైలర్ 2 నిలుస్తుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ సినిమాలో చాలా మంది స్టార్స్ యాక్ట్ ఉన్నారు. రమ్యకృష్ణ, విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్.. ఇలా ఎంతో మంది వివిధ పాత్రలు పోషించారు.సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ సినిమాలో చాలా మంది స్టార్స్ యాక్ట్ ఉన్నారు. రమ్యకృష్ణ, విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్.. ఇలా ఎంతో మంది వివిధ పాత్రలు పోషించారు. కాగా జైలర్, జైలర్ 2 సినిమాల్లో రజనీకాంత్ కోడలిగా నటించి మెప్పించింది మిర్నా మీనన్. మలయాళం సినిమా ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మలయాళంతో పాటు ఎక్కువగా తెలుగు, తమిళ సినిమాల్లోనే నటిస్తోంది. తెలుగులో క్రేజీ ఫెలో, ఉగ్రం, నా సామిరంగ తదితర సినిమాల్లో హీరోయిన్ గా, సెకెండ్ హీరోయిన్ గా చేసిందీ అందాల తార.కాగా జైలర్, జైలర్ 2 సినిమాల్లో రజనీకాంత్ కోడలిగా నటించి మెప్పించింది మిర్నా మీనన్. మలయాళం సినిమా ఇండస్ట్రీకి చెరమ్యకృష్ణ, విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్.. ఇలా ఎంతో మంది వివిధ పాత్రలు పోషించారు. కాగా జైలర్, జైలర్ 2 సినిమాల్లో రజనీకాంత్ కోడలిగా నటించి మెప్పించింది మిర్నా మీనన్. మలయాళం సినిమా ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మలయాళంతో ందిన ఈ ముద్దుగుమ్మ మలయాళంతో పాటు ఎక్కువగా తెలుగు, తమిళ సినిమాల్లోనే నటిస్తోంది. తెలుగులో క్రేజీ ఫెలో, ఉగ్రం, నా సామిరంగ తదితర సినిమాల్లో హీరోయిన్ గా, సెకెండ్ హీరోయిన్ గా చేసిందీ అందాల







# ప్రభాస్ బర్త్ డేకు అదిరిపోయే ట్రీట్.. ఫౌజీ అప్డేట్ ఇచ్చిన నిర్మాత..

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ నిర్మాణంలో తెరకెక్కుతున్న "దొంగ నా కొడుకు" చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం సినీ వర్గాలలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా నిర్మాత వై. రవి శంకర్ మాట్లాడుతూ, ఈ చిత్రం నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుందని అధికారికంగా ప్రకటించారు. చిల్డ్రన్స్ డేకి ముందు విడుదల కావడంతో ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుందని, భారీ విజయం సాధిస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. దర్శకుడు శ్రీను కంబాల రూపొందించిన కథ హాస్యాన్ని ప్రధానంగా నిలుపుకుంటుందని, కథ వినగానే చాలా సంతోషించామని తెలిపారు. యువ కథానాయకుడు మౌళి తన క్యారెక్టరైజేషన్‌తో సినిమా అంతటా ప్రేక్షకులను అలరిస్తారని, టైటిల్‌కు తగ్గట్లుగా అతను చేసే అల్లరి చిల్లరి పనులు సరదాగా ఉంటాయని పేర్కొన్నారు. "లిటిల్ హార్ట్స్" తర్వాత మౌళి సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని చెప్పారుమైత్రీ మూవీ మేకర్స్ సంస్థ విభిన్నమైన జోనర్‌లలో సినిమాలు నిర్మిస్తూ వస్తోంది. రవి శంకర్ మాట్లాడుతూ, "ఇదివరకు ఒక ఎమోషనల్ సినిమా అయ్యింది. ఇమ్మీడియట్‌గా విడుదలైన రణబలి ఒక చరిత్ర, ఒక ధీరుడి కథ అయ్యింది. అలాగే నెక్స్ట్ ఈ ఫ్రైడే విడుదలయ్యే 401 ఒక హారర్ కథ. ఆ లెక్కన వెంటనే విడుదల చేసే దొంగ నా కొడుకు ఒక ఎంటర్టైన్మెంట్ కథ. ఇలా డిఫరెంట్ జోనర్స్ సినిమాలు వరుసనే అలా రావటం మా సంస్థలో కూడా చాలా ఆనందంగా ఉంది. అంటే అన్ని రకాల జోనర్లను టచ్ చేస్తున్నాం" అని తమ నిర్మాణ సంస్థ వైవిధ్యాన్ని నొక్కి చెప్పారు. "దొంగ నా కొడుకు" థియేటర్లలో పెద్ద విజయం సాధిస్తుందని, ప్రేక్షకులు తప్పకుండా చూడాలని కోరారు.ఈవెంట్ సందర్భంగా మీడియా ప్రతినిధులు, ప్రభాస్ నటిస్తున్న "ఫౌజీ", రామ్ చరణ్ 17వ సినిమా గురించిన అప్‌డేట్‌ల కోసం రవి శంకర్‌ను అడిగారు. దీనిపై స్పందిస్తూ, అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా "ఫౌజీ" సినిమా కథ, హీరో పాత్ర గురించి తెలియజేసే ఒక చిన్న వీడియోను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇది "బాహుబలి"

# ఆ ఒక్క పని చేయకపోవడమే బెస్ట్.. డబ్బు సంపాదనలో ఇదే మంచి సలహా..



ప్రముఖ నటుడు, రచయిత హర్షవర్ధన్ ఇటీవలి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో డబ్బు, ఆర్థిక నిర్వహణ, కుటుంబ సంబంధాలపై తన వ్యక్తిగత అభిప్రాయాలను, అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా, ఆర్థిక భద్రత, తల్లిదండ్రులతో అనుబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆకట్టుకున్నాయి. హర్షవర్ధన్ తన జీవితంలో ఙువీ×లకు ప్రాధాన్యత ఇవ్వరని స్పష్టం చేశారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసేటప్పుడు మొత్తం చెల్లించి కొనుగోలు చేయడానికే తాను ఇష్టపడతానని తెలిపారు. అయితే, ఇది ఆర్థికంగా సరైన పద్ధతి కాదని ఇటీవలి కాలంలో గ్రహించానని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వంటి వాటి ద్వారా తాను ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకుంటున్నానని చెప్పారు. ఉదాహరణకు, పది లక్షల విలువైన కారును ఒకేసారి కొనే బదులు, కొంత డౌన్ పేమెంట్ చెల్లించి, మిగిలిన మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిగా పెడితే కాలక్రమేణా ఎక్కువ లాభం వస్తుందని, దానితో కారు దాదాపు ఉచితంగా వచ్చినట్టవుతుందని వివరించారు. తనకు ఆర్థిక భారం ఉండకూడదనేది ప్రధాన లక్ష్యమని, డబ్బు కోసం ఇష్టం లేని పనులు చేయకూడదనే సిద్ధాంతాన్ని పాటిస్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం తాను ఇష్టం లేని పనులు చేస్తున్నా, అవి డబ్బు కోసం కాదని, మొహమాటమో లేక మరొక అవకాశమో కావచ్చని తెలిపారు.



# ఐపీఎస్ నిత్యారెడ్డిగా సాయిపల్లవి..

పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో న్యాచురల్ బ్యూటీ.. మూవీ రిలీజ్ ఎప్పుడంటే?

వెర్సటైల్ స్టార్ హీరో ధనుష్ కథానాయకుడిగా.. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఓం -- చాప్టర్ 1: ఉధిరం -- ది బ్లడ్ వుడ్' నుంచి హీరోయిన్ సాయిపల్లవి క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియో విడుదలైంది. ఈ సినిమాలో ఆమె నిత్యారెడ్డి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటివరకు చేయని విభిన్నమైన పాత్రలో సాయిపల్లవి ఆకట్టుకుంటున్నారు. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ఆమె తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. సాయి పల్లవి పాత్ర విషయానికి వస్తే.. నిత్యారెడ్డి తెలివితేటలు, నిజాయతీ, అనుభవం ఉన్న యువ పోలీస్ ఆఫీసర్‌గా పరిచయమైంది. గతంలో సీబీఐ, ఇంటర్‌పోల్‌లో పనిచేసిన ఆమె.. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చేపట్టిన 'ఆపరేషన్ ఓం'ను ఆమె లీడ్ చేస్తుంది. ఈ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలో సాయిపల్లవి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో ఆకట్టుకున్నారు. అధికారాన్ని ప్రతిబింబించే బాడీ లాంగ్వేజ్, లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో పాటు నిత్యారెడ్డి పాత్రలోని విభిన్న కోణాలను ఈ వీడియోలో చూపించారు. సహజమైన నటన, హావభావాలతో ప్రేక్షకులను మెప్పించే సాయిపల్లవి.. నిత్యా రెడ్డి పాత్రతో మరో కొత్త సవాల్‌ను స్వీకరించారు. ఈ పాత్ర కోసం ఆమె చేసిన అద్భుతమైన మేకోవర్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ధనుష్ 'ఓం ఫస్ట్ స్ట్రైక్', మమ్ముట్టి 'బర్మా కార్తికేయన్' క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలకు అభిమానుల నుంచి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఈ మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్‌తో పాటు ఇటీవల వచ్చిన రెండో పాట 'వీళా వీరా' కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సాయి అభ్యంకర్ స్వరపరిచి, ఆలపించిన ఈ పాటకు టిప్పు స్వరం కూడా మరింత ప్లస్ అయ్యింది. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఈ పాటను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సాయిపల్లవి క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియో విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది.ఆర్ టేక్ స్టూడియోస్ బ్యానర్‌పై శ్రద్ధా అగర్వాల్ నిర్మిస్తోన్న ఈ సినిమాను ధనుష్‌కు చెందిన వండర్‌బార్ ఫిల్మ్స్‌తో కలిసి రూపొందిస్తున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ధనుష్, మమ్ముట్టి, సాయిపల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. కె. ఎళిల్ అరసు సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, ఆర్. కళైవానన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. ఎ. పన్నీర్‌సెల్వం ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. యానిక్ బెన్, కేచా ఖంపక్డీ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ అందించారు. భారీ తారాగణం, పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలు, ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతున్న పాటలతో 'ఓం -- చాప్టర్ 1: ఉధిరం -- ది బ్లడ్ వుడ్' ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా యాక్షన్ చిత్రాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237